
తెలుగు కళాసమితి(న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో రు. 100/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# కాదనడం కష్టం

అవసరాల రామకృష్ణారావు



కప్పగంతుల ఆంజనేయశాస్త్రి గారికి ఎనభై అయిదో సంవత్సరం నడుస్తోందంటే ఆయన్ని చూసిన వారెవ్వరికీ నమ్మబుద్ధి వెయ్యదు. నాటికీ నేటికీ పనులు నిర్వహించ డంలో ఆయన కున్న స్పీడూ యాక్టివిటీ గమనిస్తే ఇంకా మీసాలు ట్రిమ్ చెయ్యడం నేర్వని ఆయన మనవలికి కూడా తారెత్తిపోతుంది.

చావుకి కూడా ఆయన పేరు చెబితే తావుల్దప్పితే, రోగాలు ఆయన దరిదాపులకి రాడానికి గజగజ లాడాయంటే ఆశ్చర్యమేముంది! కళ్లజోడు రావొచ్చు, కర్ర చేతికి తప్పక పోవచ్చు, జిర్రున చీది ఎరగని ఆ శరీర తత్వమూ, ఎర్రగా చూస్తే ఎంతటివాణ్ణయినా హడలగొట్టించే ఆ వ్యక్తితత్వమూ— వీటికెలా ఉంటుంది ఢోకా?

మార్గం. ఇంటిల్లిపాదిలోనూ ఆరడుగుల ఆయన ఎత్తుకి చేరినవారు లేనట్టే ఆయన ఎత్తిన ఎత్తుని ఎత్తిపెట్టేవారు లేరునుకొనే సమయంలో...

...ముని మనవడి వయసుగల కుర్రాడొకడు శాస్త్రిగారి లోటుపాట్లు అక్కడా ఇక్కడా అనడం ప్రారంభించాడు. అయితే అవి ఇంత వరకు ఆయన చెవిని చేరినట్టులేదు.

మొట్టమొదట్నుంచీ కట్టుబాట్లలో ఉంచాడు గనక ఆ యింటి ఆడంగులకి ఆయన ముందు నోరెత్తే ఛాన్సు ఎప్పుడూ లేదు. మగ వాళ్ల కయినా ఎవరి బలహీనతలు వాళ్ల కున్నాయి. పెద్ద కొడుక్కి పేకాడితేగాని పొద్దు గడవదు.

'పుట్టిన వాళ్ళందరూ బాగుండి పైకొస్తే ఎన్ని కబుర్లయినా చెప్పొచ్చు, పట్టిన పథకాలన్నీ బంగారమై అంతా స్వయంకృషి అని చాటు కోవచ్చు' అనే అభిప్రాయం వారి బంధువుల్లో కొందరికి లేకపోలేదు. అయినా ఆయన కను దమ్ముల్లోకి ఓసారి చూసేసరికి అలా పైకి అనాలనేవారి కోరిక దమ్ముల్లేక ఎక్కడికక్కడే దుమ్ములో కలిసిపోతుంది!

పాతిక మంది కుటుంబ సభ్యులకి పాతికేళ్ల పై మాటగా ఆయన చెప్పిందే వేదం, చూపిందే

మూడో మనవడు చెయిన్ స్మోకరు. బ్రహ్మచారిగా ఉండిపోయి శాస్త్రిగారి పనులు దగ్గిరుండి చక్కబెట్టే తమ్ముడి కొడుక్కి చుక్క వేసుకోందే నిద్రపట్టదు. ఇలాంటివి ఉన్నవాళ్లకి ఇవి లేని వాళ్లమీద కపటభక్తి సహజం. భక్తోభయమో తను రైటనుకున్నది అక్షరాలా ఆచరణలో పెట్టడమే శాస్త్రిగారి ఆశయం. పెద్దగా పాటు పడ

# కాలమ్ దాటని కథ

## నిచ్చరిత

అతను రోజూ అర్ధరాత్రి ఇంటికి తాగి వస్తాడు. రాగానే భార్యను తంతాడు, తిడ్తాడు. తర్వాత ఆమె చేత వళ్ళు తోమించుకుని స్నానం చేస్తాడు. తిరిగి ఆమెతో ఆట ఆడతాడు. ఆపై బండ నిద్ర పోతాడు. పదింటికి లేచి పిచ్చి తిండి తిని ఊరిమీద పడ్తాడు. తిరిగి అర్ధరాత్రే వస్తాడు. వచ్చీరాగానే... యథా ప్రకారం తన్నడం ... తిట్టడం... స్నానం... ఆడు కోవడం!

ఈ చోద్యం మా వీధివారికీ, చుట్టు ప్రక్కల వారందరికీ వింతగా ఉంది. వీళ్ళేం మొగుడూపెళ్ళాలురా భగవంతుడా అని వెర్రి వెంగళప్పల్లా మొఖం వేసుకుని చూస్తుంటారు. ఆమె ఎందుకు అతన్ని అలా భరిస్తున్నదో తెలియకుండా పోయింది. ఆ వెధవ ఎందుకు ఆమెను అంత చిత్ర హింస పెడ్తున్నాడో కూడా అర్థం కాకుండా పోయింది. ఇలా ఎంత కాలం ఈ సస్పెన్స్‌లో ఉండాలో అయోమయం అయింది.

అందుకని ఆ వాడ ఆడవారంతా ఒక వైపు, మొగవారనే వారంతా ఒకవైపు చేరి 'రంధ్రాన్వేషణ' సాగించారు.

మొగ గ్రూపులోని ఒక ఆసామికి అతను ఒక చిన్న బారులో బాగా తాగి ప్రక్కవాడితో ప్రేలుతున్న నిజం దొరికింది. అదేమయ్యా అంటే — అతను ఆమెను లేపుకొచ్చాట్ట. ఆమె ఒక పెద్ద ఆసామి మూడో భార్యట. ఆమెను లేపుకొచ్చాట్ట. కావాలనేం కొట్టటం



లేదట. అదెక్కడ తనలాంటి మరొకడు దొరికితే లేచిపోతుందనే భయం తోనే కొడుతున్నాట్ట... తిడుతున్నాట్ట.

ఇకపోతే ఆడ గ్రూపులోని ఒక సి.ఐ.డీ. కారిణి లాక్కొచ్చిన నవ సమాచారం – ఆమె ఎందుకు అతను కొట్టినా, తిట్టినా, ఏం చేసినా భరిస్తుందంటే... ఇంకోడు లేపుకుపోయినా, తను లేచిపోయినా — వాడు ఇంతకంటే ఇంకేం చెయ్యలేడు కనుక — చెయ్యడు కనుక – అని అట!

ఈ రెండు రహస్యాలు తెలిసిన తర్వాత నిజంగా మా వీధి వీధంతా ప్రశాంతంగా ఉన్నది వారి మానాన వారిని వదిలేసి. వారి పిచ్చిగాని వదిలెయ్యక ఏం చేస్తారు?

—ప్రషాడార్కె

కుండా నీడపాటున బతుకులు వెళ్ళిపోడమే ఆ యింటి మగవాళ్ల కోరిక. ఆయన ఏకఛత్రాధిపత్యం ఇంతకాలం సాగడానికి వారి బాధ్యత కూడా తక్కువేం కాదు మరి!

ఈ మెతక సరుకులోకి మెరుపుదాడిలా ప్రవేశించిన మెరిక పేరు శివం. మొన్నటి ఎలక్షన్లకి ఓటు హక్కు వచ్చిన వయసు వాడిది ఢిల్లీలో చదువుకుంటూ ముత్తాతగార్ని స్టడీ చెయ్యడానికి శలవలకి వచ్చాడు.

'అందర్లా చాటున గాక ఎదురుగా సిగరెట్లు తాగి ముత్తాత మొహాన్నే పొగవదులుతాడు, హవాయ్ స్లిప్పర్స్‌తో ఇల్లంతా తిరుగుతాడు, ఇరవైఅయిదు రూపాయిలు కట్టి తన పేరు చివరి 'శాస్త్రి' తెగ్గొట్టించుకున్నానని చెబుతాడు... యిలాటివేగా చేస్తాడు' అని శివం గురించి విన్నవాళ్లంతా అనుకున్నారుగాని అలాటివి ఒక్కటైనా చెయ్యలేదు! పైగా ఆయన డికాక్షను కాఫీ అయినా పుచ్చుకుంటారేమోగాని వాడు వక్కపొడి అయినా వేసుకున్నట్లు కనపడదు.

"మీ ముత్తాతగారి జీవిత చరిత్రగాని రాస్తావా ఏం రా?" అని అడిగింది శాస్త్రిగారి భార్య వాడొచ్చిన వారానికి కాబోలు. "రాయా లనే ఉందండీ, ఎందుకో తెలుసా? అలాంటి పొరపాటు నాయకత్వం మరెవరూ వహించకుండా". ఈ మాట శివం హాలులో నిలబడి గట్టిగా అన్నాడేమో ఎక్కడి వాళ్లక్కడ పనులు మానేసి అక్కడ పోగయిపోయారు. నిరంకుశానికి జవాబుగా ఏ చిన్న విప్లవకారుడు దొరికినా ఆ వీపు వెనక చేరడం 'మంద' బుద్ధి ముఖ్య లక్షణం కదా! ఆ వేళకి శాస్త్రిగారు ఇంట్లో లేరనుకోడం వారికాపాటి ధైర్యాన్నయినా ప్రసాదించింది. శివం కొనసాగించాడు:

"కొన్ని దశాబ్దాల నుంచి తాతగారు దేన్నయినా తన దృష్టినుంచే పరిశీలించి పరిష్కరించడం చేస్తున్నారు. బద్ధకస్తులూ భోగలాలసులూ అయిన కుటుంబ సభ్యులు ఆ మనస్థయిర్యాన్ని తమ స్వార్థానికిఅనువుగామలచుకున్నారు. తాతగారు దాన్ని తమ నాయకత్వాన్ని గౌరవించడంగా, తమ పెద్దరికాన్ని మన్నించడంగా అర్థం చేసుకున్నారు. తమ ఏలుబడిని మరింత సంకుచితంగా రూపు దిద్దుకున్నారు. ఇంట్లో అయినా రాష్ట్రంలో అయినా దేశంలో అయినా హీరో వర్షిప్ ఉంటే నీరోలు వర్ధిల్లక మానరు. తాతగారిది చాలా మంచి ఆరోగ్యం గనక ఎవరికే రోగం వచ్చినా 'ఏదో తినేసి ఉంటారు, భరించండి' అంటారు. ఆయన్ది చాలా జాగ్రత్త గనక ఎవరింట్లో ఏ దొంగతనం జరిగినా 'అశ్రద్ధగా ఉంటే ఏమవుతుంది, అనుభవించండి' అంటారు. వీటన్నిటినీ మించి ఈ వారంలో నేను ఆయన్లో ఓ ప్రత్యేకత చూశా......"

నిజానికి ఊపిరి బిగబెట్టుకు వింటున్న ఆ యింటి జనంతో పాటు శివం చూడనిది ఒకటుంది! చడీ చప్పుడూ లేకుండా చాటున నిలబడి శాస్త్రిగారు ఆ చుట్టు పక్కలే ఉండి వినడం!!

"ఓ ఉదాహరణ యిస్తే నే చెప్పేది యింకా మీకు సులువుగా బోధపడుతుంది. ఇప్పుడొస్తున్నాయి చూడండి, గ్రైండర్, కుకర్, గాస్‌స్టవ్, ఫ్రిజ్ ఇలాంటి వంటింటి సులభసాధనాలు పల్లెటూళ్లో సహా ఇవిప్పుడు వాడుతున్నారు. ఇంకా యివిక్కడ చేరలేదంటే ఆయన మనస్తత్వమే కారణం. తాతగారు తన జీవితంలో ఎంతో కష్టపడి పైకొచ్చారు. ఇంకో అంత కష్టపడి ఇంత ఆస్తిని నిలబెట్టుకొచ్చారు. ఇప్పటికీ ఎంతో కష్టంతో ఇంత పెద్ద సంసారాన్ని ఒక్క చేతిన ఈడ్చుకొస్తున్నానని విశ్వసిస్తున్నారు. అందుకనే కష్టపడందే లభించే ఫలితాలు, అంటే 'తేలిక సాధనాలు' ఆయన ఆమోదించలేదు. సులభంగా జరిగిపోయేదేదీ ఆయనకి నచ్చదు. పెద్ద మామయ్య పెళ్లికి ఏమైందిట! ఉన్న ఊళ్లో హాయిగా కన్ను కలిగినట్టు పెళ్లి చేస్తానని కన్యాదాత మొత్తుకుంటే యీయన విన్నారా! రెండొందల మందినీ తిరపతికి నడిపించారు. తిరిగొచ్చేసరికి సగంమందికి జ్వరాలుట. అక్కడికి గాని ఆయనకి పెళ్లైనట్టు ఉండదు!"

"ఓరి డిప్పకాయా! హనుమంతుడి దగ్గిర్రటా కుప్పిగంతులు?" అంటూ ఇక ఉండలేక శాస్త్రిగారు వెనకనుంచి శివం జబ్బ చరిచారు. ఎక్కడి వాళ్లక్కడ చల్లగా సద్దుకున్నారుగాని శివం చెక్కు చెదరలేదు. పైగా యిటు తిరిగి యిలా జవాబు చెప్పాడు:

"నియమాలూ నీతులూ కాలాన్నిబట్టి మారక తప్పదు తాతయ్యా! నోటి మాటకాదు రుజువు కూడా ఉంది, కావలిస్తే చూడు. నిన్ను నమ్మి కిమ్మనకుండా పడి ఉన్నారనుకుంటున్నావే నీ నాయకత్వంలోని యీ యింటి జనం, మరి నీకు వ్యతిరేకంగా నేను చెబుతూంటే, ఇంతసేపూ అంత ఆసక్తితో విన్నారేం!"